

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

బుధవారం, జులై 29, 2026 | పేజీలు: 7


## నల్లమల్ల నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి

**-257 ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలి**

**-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**



**నాగర్ కర్నూల్ : జులై 28 (ప్రజా జ్యోతి)**

అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని నల్లమల్ల రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో నివసిస్తున్న నిర్వాసిత కుటుంబాలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పునరావాస కార్యక్రమాలను వేగంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.తొలి విడతలో నల్లమల్ల అటవీ ప్రాంతం నుంచి తరలించనున్న ఐదు గ్రామాలకు చెందిన 257 కుటుంబాల కోసం పెద్దకొత్తపల్లి

## నల్లమల గిరిజనుల.. ఆదివాసీలు,ఎస్సీ ఎస్టీల

# అభ్యున్నతే లక్ష్యం

- అచ్చంపేట నియోజకవర్గంలో రూ.12.70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రాష్ట్ర మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్
- చెంచు గిరిజనుల స్వయం ఉపాధికి రూ.1.80 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం





**నాగర్ కర్నూల్ జులై 28**
**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల ఆదివాసుల ఎస్సీ ఎస్టీ అభ్యున్నతే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం కొనసాగుతుందని ఎస్సీ ఎస్టీ వయోవృద్ధుల.. వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం అచ్చంపేట నియోజకవర్గం పర్యటన లో భాగంగా.. స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి, గురుకులాల ఆకస్మిక తనసి చేశారు. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి విద్యార్థులు, సిబ్బందితో ముఖాముఖి విద్య, వసతి, మౌలిక వసతులపై సమగ్ర సమీక్ష
దివంగత దళిత ఉద్యమ నాయకుడు పుట్టపాక మహేంద్రనాథ్ కలలు కన్న సమసమాజ నిర్మాణం, దళిత,గిరిజన సాధికారత, నాణ్యమైన విద్య, సమగ్ర అభివృద్ధి లక్ష్యాల సాధనకు ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన నల్లమల గిరిజన ప్రాంతాల అభివృద్ధిని ప్రత్యేక లక్ష్యంగా తీసుకుని పనిచేస్తోందని, గిరిజన కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడం, వారి పిల్లలకు అత్యున్నత స్థాయి విద్యను అందించడం, ఉపాధి అవకాశాలను విస్తరించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా భావిస్తోందని మంత్రి అన్నారు. ముందుగా
నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మన్ననూరులో పర్యటించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా అధికారులు,

### విద్యా సంస్థల భవన నిర్మాణ పనులు

# వేగవంతం చేయాలి

- నిర్దేశిత గడువులోగా పూర్తి చేయకపోతే చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



### ముడుమాల్ నిలువురాళ్ల పార్కు అభివృద్ధి పనులకు

# మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపన

### నిలువురాళ్లు అద్భుతం

**కృష్ణా జులై 28 ( ప్రజా జ్యోతి)**

చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని స్పష్టం చేశారు రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని ముడుమాల్ గ్రామంలో ఉన్న చారిత్రక నిలువురాళ్ల పార్కు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా



### నల్లమల గిరిజనుల.. ఆదివాసీలు,ఎస్సీ ఎస్టీల

# అభ్యున్నతే లక్ష్యం

సంక్షమ శాఖ అధికారులు, గురుకుల విద్యాసంస్థల సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి వివిధ గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు.

మంత్రి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం, పీవీటీజీ గురుకుల విద్యాసంస్థ, గిరిజన బాలికల గురుకుల పాఠశాల, ఇతర విద్యాసంస్థల తరగతి గదులు, హాస్టళ్లు, వంటశాలలు, భోజనశాలలు, తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్లు, వసతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న విద్యా సౌకర్యాలు, ఆహార నాణ్యత, ఆరోగ్య సేవలు, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, క్రీడా సామగ్రి, ఉపాధ్యాయుల బోధన తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి సంకోచం లేకుండా తమ సమస్యలను చెప్పాలని సూచిస్తూ, ప్రభుత్వం ప్రతి సమస్యను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక సందేశం ఇచ్చిన మంత్రి, నల్లమల అడవులు తెలంగాణకు ప్రకృతి వరమని, వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి సంవత్సరం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా అమ్రాబాద్, పదర మండలాల్లో ఆర్టికల్--273(1) గ్రాంట్, ప్రధానమంత్రి ధర్తి ఆబా జనజాతి గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకాల కింద రూ.12.70 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. విద్యా సంస్థల్లో అదనపు తరగతి గదులు, డార్మిటరీలు, కిచెన్ కమ్ డైనింగ్ హాల్స్, ప్రహరీ గోడలు, టాయిలెట్ బ్లాకులు, తాగునీటి సదుపాయాలు, స్టోరేజ్ సంపులు, ఇతర మౌలిక వసతుల నిర్మాణం ఈ నిధులతో చేపట్టనున్నట్లు తెలిపారు. అదే విధంగా చెంచు గిరిజనుల ఆర్థికాభివృద్ధికి ఊతమివ్వాలనే లక్ష్యంతో రూ.1.80 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆధునిక షాపింగ్ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన చేశారు. అడవుల్లో సేకరించే తేనె, చింతపండు, ఉసిరి, ఔషధ మొక్కలు, వెదురు ఉత్పత్తులు, హస్తకళా వస్తువులు, ఇతర అటవీ ఉత్పత్తులను నేరుగా విక్రయించే అవకాశం కల్పించడం ద్వారా మధ్యవర్తుల దోపిడీని అరికట్టి గిరిజన కుటుంబాలకు అధిక ఆదాయం వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ...., మహేంద్రనాథ్ గారు తన జీవితమంతా దళితులు, గిరిజనులు, పేద ప్రజల అభ్యున్నతి కోసం అంకితం చేశారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యతను ప్రజా ప్రభుత్వం స్వీకరించిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, నాణ్యమైన విద్య అందరికీ చేరేలా సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నాం. నల్లమల బిడ్డల భవిష్యత్తు కోసం ఎంత ఖర్చైనా వెనుకాడబోము. అవసరమైన ప్రతి రూపాయిని ప్రభుత్వం వెచ్చిస్తుంది అని స్పష్టం చేశారు.

నల్లమల ప్రాంతంలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తోందని ఆయన తెలిపారు. దేశంలోనే ఆదర్శప్రాయంగా గురుకుల విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం పెంచడంతో పాటు కాస్మొటిక్ చార్జీలను కూడా గణనీయంగా పెంచి విద్యార్థుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిన

పదేళ్లకు పైగా సేవలందిస్తున్న నాన్-టీచింగ్ సిబ్బంది, వంట కార్మికుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. చిన్నచిన్న కారణాలతో సస్పెండ్ అయిన వారి కేసులను శాఖాపరంగా సమీక్షించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల సంక్షేమంతో పాటు విద్యార్థుల భవిష్యత్తు కూడా ప్రభుత్వానికి సమానంగా ముఖ్యమని అన్నారు. మహిళా గిరిజన గురుకుల పాఠశాల తనిఖీలో తాగునీరు, మరుగుదొడ్లు, భవనాల మరమ్మతులు, ఉపాధ్యాయుల కొరత వంటి సమస్యలు తన దృష్టికి వచ్చాయని, వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. విద్యార్థుల భద్రత, పరిశుభ్రత, నాణ్యమైన విద్య విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ...., అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి మన నల్లమల్ల ముద్దుబిడ్డ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యంగా నల్లమల ప్రాంతంలోని చెంచు గిరిజనులు, దళితులు, వెనుకబడిన వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. దశాబ్దాలుగా అభివృద్ధికి దూరంగా ఉన్న నల్లమల గ్రామాలకు ఇప్పుడు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక వసతులు వేగంగా చేరుతున్నాయని తెలిపారు.

రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వయంగా నల్లమల ప్రాంతంలో పర్యటించి గురుకుల విద్యాసంస్థలను సందర్శించడం, విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు సురక్షితమైన వసతి, నాణ్యమైన ఆహారం, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

అమ్రాబాద్, పదర మండలాల్లో రూ.12.70 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు ఈ ప్రాంత రూపురేఖలను మార్చివేస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో కొత్త భవనాలు, అదనపు తరగతి గదులు, డార్మిటరీలు, కిచెన్ కమ్ డైనింగ్ హాల్స్, ప్రహరీ గోడలు, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య వసతులు కల్పించడం ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు.

చెంచు గిరిజనుల కోసం రూ.1.80 కోట్లతో నిర్మించనున్న ఆధునిక షాపింగ్ కాంప్లెక్స్ వారి ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతుందని తెలిపారు. గిరిజనులు అడవుల నుంచి సేకరించే తేనె, చింతపండు, ఉసిరి, ఔషధ మొక్కలు, వివిధ ఉత్పత్తులు తదితర వస్తువులను నేరుగా విక్రయించుకునే అవకాశం కల్పించడం ద్వారా మధ్యవర్తుల దోపిడీ తగ్గి, గిరిజన కుటుంబాలకు మెరుగైన ఆదాయం లభిస్తుందని ఎమ్మెల్యే మంత్రికి వివరించారు.

అచ్చంపేట నియోజకవర్గాన్ని విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, సాగునీరు, గిరిజన సంక్షేమం వంటి అన్ని రంగాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. నల్లమల ప్రాంత ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని, ప్రతి గిరిజన తండా, ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందే వరకు తమ కృషి కొనసాగుతుందని డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ స్పష్టం చేశారు. అనంతరం మద్దిమడుగు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు.

ఆలయ పూజారులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించే తీర్థ ప్రసాదాలను అందజే శారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, డిఇఓ రమేష్ కుమార్, అచ్చంపేట ఆర్డీవో యాదగిరి ,ఆయా శాఖల జిల్లా అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, గురుకుల విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్లమల్ల నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి

మండలం బాచారం గ్రామ సమీపంలో ఏర్పాటు చేయనున్న రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్ కాలనీ అభివృద్ధి పనులపై మంగళవారం జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పునరావాసానికి సంబంధించిన శాఖల అధికారులు పాల్గొని ఇప్పటివరకు అభివృద్ధి పనులకు అంచనాల ప్రతిపాదనలు,పనుల నిర్వహణ,భవిష్యత్ కార్యాచరణపై జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సవివరంగా చర్చించారు. నల్లమల్ల అటవీ ప్రాంతం నుంచి పునరావాసం పొందుతున్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అన్ని మౌలిక వసతులతో కూడిన గృహాన్ని అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. ఇందుకోసం బాచారం వద్ద గుర్తించిన స్థలంలో నిర్మించనున్న 257 గృహాలను జాప్యం లేకుండా ప్రారంభించాలని,టెండర్ ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేసి అర్హత కలిగిన నిర్మాణ సంస్థను ఎంపిక చేయాలని, నిర్ణీత గడువులోగా నాణ్యత ప్రమాణాలకనుగుణంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

.లింగాల,పెద్దకొత్తపల్లి మండలాల పరిధిలో అటవీ శాఖ నుంచి రెవెన్యూ శాఖకు బదిలీచేసిన భూముల్ని రెవెన్యూ రికార్డు లో నమోదు చేసేలా సి.సి.ఎల్.ఏకు ప్రతిపాదనలు పంపి ప్రక్రియను పూర్తి చేయాలని,ప్రతి నిర్వాసిత కుటుంబానికి ఐదు ఎకరాల వ్యవసాయ భూమితో పాటు 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి, ఇంటి నంబర్లు,సర్వే నంబర్లతో కూడిన పత్రాలను ఈ ఏడాది ఆగస్టు 10 లోగా అందించేలా రెవెన్యూ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని,భూముల కేటాయింపు ప్రక్రియలో జాప్యం జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని,బాచారం వద్ద ఏర్పాటు చేస్తున్న ఆర్.అండ్.ఆర్ కాలనీలో నివసించే కుటుంబాలకు అవసరమైన మౌలిక వసతులను సమగ్రంగా కల్పించి, కాలనీకి విద్యుత్ సరఫరా కల్పించేందుకు అవసరమైన అనుమతులు ఇప్పటికే మంజూరైనట్లు సమావేశంలో అధికారులకు వివరించగా మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని, అదే విధంగా చిన్నారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అంగన్‌వాడీ భవన నిర్మాణానికి,పబ్లిక్ మూత్రశాలల నిర్మాణానికి జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో పరిపాలనా అనుమతులు జారీచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తాగునీటి సరఫరా,విద్యుత్, పారిశుద్ధ్య సదుపాయాలు,డ్రైనేజీ వ్యవస్థ,అంతర్గత రోడ్లు,విద్యుత్ దీపాలు,కమ్యూనిటీ అవసరాలకు సంబంధించిన మౌలిక వసతుల కృషిపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించి ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి చేపట్టాల్సిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి నిర్వాసిత కుటుంబాలు కొత్త ప్రాంతానికి వెళ్లిన తర్వాత ఎలాంటి అసౌకర్యం ఎదురుకాకుండా అన్ని సదుపాయాలు ముందుగానే సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పునరావాస కార్యక్రమం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య అంశమని ప్రతిశాఖ తనకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని పనుల పురోగతిని సమీక్షిస్తూ,ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించి ప్రాజెక్టు అమలులో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో కన్వీనర్ జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర,అదనపు కలెక్టర్ చిన్నయ్య,ఆర్డీవో బన్సీలాల్,జిల్లా అధికారులు,సంబంధిత మండల తహసీల్దార్లు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ముడుమాల్ నిలువురాళ్ల పార్కు అభివృద్ధి పనులకు మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపన

మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ...చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు పర్యాటక కేంద్రాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నిలువురాళ్ల పార్కును మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే ముడుమాల్ నిలువురాళ్ల పార్కుకు మరింత గుర్తింపు లభించడంతో పాటు పర్యాటకుల సంఖ్య పెరిగి స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని మంత్రి పేర్కొన్నారు ఈ సందర్భంగా దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేద కుమార్ మాట్లాడుతూ...

ముడుమల్ నిలువు రాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణం అని,యూనెస్కో శాశ్వత గుర్తింపు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

నిలువురాళ్ల ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది వరకు ఇక్కడ ఉన్న కలెక్టర్లు నిలువు రాళ్ళ పరిరక్షణ కోసం అవసరమైన చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. యునెస్కో శాశ్వత గుర్తింపు కొరకు కొన్ని సూచనలు ఇచ్చారని వాటిని పాటించి గుర్తింపు పొందేలా కృషి చేయాలన్నారు. ఇదివరకే మంత్రి వాకిటి శ్రీహరి గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఇందుకు తగిన వసతులు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని 400 పాఠశాలల హెడ్మాస్టర్లకు శిక్షణ ఇచ్చి దాదాపు 60 వేల మంది విద్యార్థులు మూడుమాల్ నిలువు రాళ్ళను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే 20 మంది టూరిస్ట్ గైడ్లను ఏర్పాటు చేసి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఇందుకు తగిన మ్యాప్ తయారు చేయాలన్నారు. ప్రజలు భాగస్వాములై ఇక్కడి విశిష్టతను ప్రపంచానికి తెలియజేసేలా అవగాహన కల్పించుకోవాలన్నారు. శాస్త్ర విజ్ఞానం రాకముందే 3 వేల సంవత్సరాల క్రితం నిలువురాళ్ల రూపంలో నక్షత్ర మండలాన్ని ఆనాడే రూపొందించారని తెలిపారు. మనకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో విశిష్టతను చాటేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

### విద్యా సంస్థల భవన నిర్మాణ పనులు

# వేగవంతం చేయాలి

మహబూబ్‌నగర్, జూలై 28( ప్రజా జ్యోతి బ్యూరో ): జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీలు), యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, ట్రిపుల్ ఐటీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూళ్లు, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో చేపడుతున్న భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కేజీబీవీ ప్రత్యేక అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు, పంచాయతీరాజ్, విద్య సంక్షేమ మౌలిక సదుపాయాల సంస్థ ఇంజినీరింగ్ శాఖ ఏఈలు, డీఈలు, ఈఈలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యా సంస్థల్లో నిర్మాణ పనులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, కాంట్రాక్టర్లు, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు కార్మికులను నియమించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. తదుపరి సమీక్షలో పనితీరు ఆధారంగానే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జడ్చర్ల నియోజకవర్గంలోని బాలానగర్ మండలం పెద్దాయింపల్లి, దేవరకద్ర నియోజకవర్గంలోని సీసీకుంట మండలం దమగ్నాపూర్ గ్రామాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పనుల పురోగతిపై ఆరా తీశారు. అలాగే ట్రిపుల్ ఐటీ భవన నిర్మాణాలు, స్థల సేకరణ తదితర అంశాలను త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు.

మండలాల వారీగా కేజీబీవీలు, జడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాలలు, ఎంపీపీఎస్ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేపడుతున్న నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ముఖ్యంగా అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు, సైన్స్ ల్యాబ్‌లు, లైబ్రరీలు, కిచెన్ భవనాల నిర్మాణాలను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. నాబార్డ్, పీఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల పథకాల కింద మంజూరైన అన్ని చిన్న సివిల్ నిర్మాణాలు, మరమ్మతు పనులను నెలరోజుల్లో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కేజీబీవీ ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో చొరవ చూపి పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. స్థలాల కేటాయింపు, సాంకేతిక అనుమతులు, తీర్మానాలు వంటి అంశాల్లో జాప్యం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. నిర్మాణ పనులు నిలిచిపోవడంతో విద్యార్థులు మౌలిక సదుపాయాల కోసం ఇబ్బందులు పడుతున్నారని, ఇది ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఇంజినీరింగ్, విద్యాశాఖ అధికారులు తరచూ క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, పరిశీలన ఫొటోలను ప్రత్యేక వాట్సాప్ గ్రూపులో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. మరో 15 రోజుల్లో తిరిగి సమీక్ష నిర్వహిస్తామని, అప్పటికి అన్ని పనులు గణనీయంగా పురోగతి సాధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనులు పూర్తయిన వెంటనే మెజర్‌మెంట్ బుక్ (ఎంబీ) నమోదును నిబంధనల మేరకు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, విద్య మౌలిక సదుపాయాల సంస్థ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు

**పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి,**

**బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ధన్నోజు నరేష్ చారి.**



**కల్వకుర్తి, జులై 29 (ప్రజా జ్యోతి):**
పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చెయ్యాలనిబీజేవైఎం జిల్లా అధ్యక్షులు ధన్నోజు నరేష్ చారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీజుల బకాయి - బిజెపి లడాయి ఉద్యమంలో భాగంగా విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ, భారతీయ యువమోర్చా రాష్ట్ర పార్టీ పిలుపు లో భాగంగా ఫీజు రియంబర్స్మెంట్ రావాల్సిన రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది విద్యార్థులతో సంతకాల సేకరణ లో భాగంగా కల్వకుర్తి పట్టణంలో గల గవర్నమెంట్ మోడ్రన్ డిగ్రీ కాలేజ్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, కృష్ణవేణి జూనియర్ కాలేజ్, సావిత్రిబాయి పూలే ఒకేషనల్ కాలేజ్, న్యూ ఏరా కాలేజ్, వివిధ కాలేజీలలో విద్యార్థులకు రావలసిన బకాయిల గురించి విద్యార్థులకు తెలియజేస్తూ విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక విద్యార్థికి ఎంత బకాయి ఉందో వారి చేతనే రాయిస్తూ, సంతకాల సేకరణ చేయడం జరిగిందనీ, అలాగే కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు ఇచ్చిన హామీలు విద్యార్థినిలకు స్కూటీలు, ల్యాప్ టాప్ లు ఇస్తామని దొంగ హామీలు ఇచ్చి మోసం చేసిన విధానం విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది.. గడిచిన 5 సంవత్సరాల నుంచి ఒక్కొక్క విద్యార్థికి సంవత్సరానికి 5000 చొప్పున ఇవ్వాల్సి ఉంది. అప్పుడు 5ఐ5000 = 25,0000/- ఒక్కొక్క విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ ఉన్నది , వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను ప్రభుత్వం విడుదల చేయకపోతే రానున్న రోజుల్లో యువమోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు తీసుకొని ముందుకు సాగుతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.
విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి, ఫీజుల బకాయి -- దీఙ్రీ లడాయి' ఉద్యమం విద్యార్థుల హక్కుల కోసం ఉద్యమిస్తామన్నారు.
ఈకార్యక్రమంలో కౌన్సిలర్ లు నరసింహ,రామకృష్ణ, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్ , బిజెపి మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు నరెడ్ల శేఖర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర మాజీ ఓబీసీ కార్యవర్గ సభ్యులు సురేందర్ గౌడ్ , బిజెపి కల్వకుర్తి మండల జనరల్ సెక్రెటరీ బచ్చలకూర శ్రీశైలం, తలకొండపల్లి మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్, కల్వకుర్తి మండల యువ మోర్చా అధ్యక్షులు నాప శివ,యువ మోర్చా జిల్లా నాయకులు శివాజీ, దేరంగుల శివ, తలకొండపల్లి శ్రీశైలం, యువ నాయకులు ఆనంద్, పంజుగుల చింటూ, అరవింద్ రెడ్డి, లక్ష్మీనరసింహ , సాయి, గణేష్, శ్రీకాంత్, భరత్, అఖిల్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు...

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూభాగ్యస్వాములు కావాలి

**సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి**



**కల్వకుర్తి జులై 29 (ప్రజా జ్యోతి):**
పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలని సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో ప్రతి ఒక్కరికి పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలి పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టి స్వచ్ఛమైన వాతావరణం అందించాలంటే గ్రామంలో ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిజాముద్దీన్, పంచాయతీ కార్యదర్శి బండ రమేష్, వార్డు సభ్యులు కిషోర్, సమంత రాజశేఖర్, స్వాతి బాల్ రాజు, అలివేల జంగమయ్య, సికిందర్, సందడి పర్వత రెడ్డి, డొక్క రజిత మల్లేష్, అక్షయ విశ్వేశ్వర్, అనురాధ జంగయ్య, ఆదిరాల యాదయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రయ్య, గ్రామస్తులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాలమూరు వేదికను పక్కన పెట్టడంపై విద్యార్థుల ఆగ్రహం

**- జాతీయ సెమినార్ పాలమూరు యూనివర్సిటీలోనే నిర్వహించాలి : ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్**
**“ఒక్కరోజు కాదు.. రెండు రోజుల పాటు వర్సిటీ వేదికగా నిర్వహించాలి” : పీయూ జాక్ చైర్మన్ పోలే నరేందర్**



మహబూబ్‌నగర్, జూలై 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ): పాలమూరు విశ్వవిద్యాలయానికి రావాల్సిన జాతీయ స్థాయి సెమినార్‌ను రంగారెడ్డి జిల్లాలోని కన్హా శాంతివనంలో నిర్వహించాలనే నిర్ణయంపై విద్యార్థి సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. గత కొంతకాలంగా పాలమూరు యూనివర్సిటీ విద్యార్థులు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరసనలు కొనసాగిస్తున్నారు. జాతీయ సెమినార్‌ను పాలమూరు యూనివర్సిటీ వేదికగానే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం విశ్వవిద్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ, పాలమూరు విశ్వవిద్యాలయ అభివృద్ధి, గుర్తింపు పెంపొందించే అవకాశాలను దూరం చేసే విధంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదని మండిపడ్డారు. పాలమూరు యూనివర్సిటీ జేఏసీ చైర్మన్, తెలంగాణ స్టూడెంట్ రెవల్యూషన్ జాక్ వ్యవస్థాపకుడు పోలే నరేందర్ మాట్లాడుతూ, జాతీయ స్థాయి సెమినార్లు విశ్వవిద్యాలయాల్లో నిర్వహించడం ద్వారా విద్యార్థులకు, అధ్యాపకులకు, పరిశోధకులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. అలాంటి ప్రతిష్టాత్మక కార్యక్రమం పాలమూరు యూనివర్సిటీలో జరిగితే వర్సిటీకి దేశవ్యాప్తంగా గుర్తింపు పెరుగుతుందని పేర్కొన్నారు.“పాలమూరు విశ్వవిద్యాలయంలోని విద్యార్థులకు జాతీయ స్థాయి మేధావులు, ప్రతినిధుల ప్రసంగాలు వినే అవకాశం కల్పించాలి. బయట ప్రాంతంలో నిర్వహించడం వల్ల స్థానిక విద్యార్థులు ఆ అవకాశాన్ని కోల్పోతారు” అని ఆయన అన్నారు.కేవలం ఒకరోజుకు పరిమితం కాకుండా కనీసం రెండు రోజుల పాటు పాలమూరు యూనివర్సిటీ వేదికగా జాతీయ సెమినార్ నిర్వహించాలని ఐక్య విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. వర్సిటీ అభివృద్ధి, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు నిర్ణయం మార్చుకోవాలని కోరాయి. విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, పాలమూరు ప్రాంతానికి సంబంధించిన కార్యక్రమాలను ఇతర జిల్లాలకు తరలించడం వల్ల స్థానిక విద్యా వాతావరణానికి నష్టం కలుగుతుందని అన్నారు. విశ్వవిద్యాలయ ప్రతిష్టను పెంచే కార్యక్రమాలను ఇక్కడే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ వైస్ ప్రెసిడెంట్ సుధీర్ రెడ్డి, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సంధ్య కార్తీక్, పీయూ జాక్ కన్వీనర్ సాయి అభినయ, ఎస్ఎఫ్ఐ పీయూ అధ్యక్షుడు రాజేష్, పీడీఎస్‌యూ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మారుతి, టీఆర్ఎస్వీ పీయూ అధ్యక్షుడు భరత్, ఎంఎస్ఎఫ్ పీయూ అధ్యక్షుడు శేఖర్, స్వేరో స్టూడెంట్ పీయూ అధ్యక్షుడు పవన్, బీఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రంజిత్, పీయూ బీసీ సంఘం అధ్యక్షుడు రాయప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర



**నాగర్ కర్నూల్ : జులై 28(ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలోని 14వ,వార్డులోమంగళవారం మున్సిపల్ చైర్మన్ తీగల సురేంద్ర కుమార్ పర్యటించి డేనేజీ సమస్యలను పరిశీలించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో అవసరం ఉన్న చోట డ్రైనేజీలు,సిసి రోడ్లను ఏర్పటు చేస్తామని పట్టణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా అభివృద్ధి పనులను వేగవంతం చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

## తాగునీటి నాణ్యత పై రాజీలేదు

**-మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి**

**నాగర్ కర్నూల్ : జులై 28 (ప్రజా జ్యోతి)**
ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వాటర్ ప్లాంట్ లు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి సూచించారు. నాణ్యత లేని లేదా కలుషిత నీరు సరఫరా చేస్తే చట్టపర చర్యలు తీసుకుంటామని,నెల రోజుల్లో మరోసారి నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



## ఉపాధి కల్పనలో మరో ముందడుగు..

**- జూలై 30న మహబూబ్‌నగర్‌లో మెగా జాబ్ మేళా**

మహబూబ్‌నగర్, జూలై 28( ప్రజా జ్యోతి ): నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో మహబూబ్‌నగర్ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీ (గురువారం) మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి మైత్రి ప్రియ తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, పిల్లలమర్రి రోడ్డులో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంస్థలు మహబూబ్‌నగర్ సమీపంలోని శ్రీ విజయ ఫర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్, మురియా అమర్ రాజా బ్యాటరీస్, అరవిందో ఫార్మా, యూకే యూఎస్సీ లైఫ్ సైన్సెస్ కంపెనీ లిమిటెడ్, కాంప్‌బెల్ కాలేజ్ పార్ట్‌నర్స్,టెలీకాలర్, ఫైనాన్స్ తదితర సంస్థలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి.ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీడీఎస్, బీఎస్సీ తదితర విద్యార్హతలు కలిగిన 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాకు హాజరుకావచ్చని అధికారులు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 12,000 నుంచి రూ. 30,000 వరకు వేతనం అందించనున్నట్లు వెల్లడించారు.
అభ్యర్థులు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, బయోడేటాతో పాటు అవసరమైన ఇతర ధ్రువపత్రాలు తీసుకురావాలని సూచించారు. జాబ్ మేళాకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, మహబూబ్ నగర్ లేదా 8919380410 నంబర్‌ను సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి తెలిపారు

# జైపాల్ రెడ్డి స్మారక స్ఫూర్తి పురస్కారాలు

**- సమాజానికి సేవ చేసిన మహనీయులకు అరుదైన గౌరవం**
**- విద్యారంగ విశిష్ట సేవలకు ఇద్దరు విశ్రాంత అధ్యాపకులకు రూ.25 వేల నగదు పురస్కారం**
**-జైపాల్ రెడ్డి సేవలు, ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి: జేపీఎన్సీఈ చైర్మన్ కె.ఎస్. రవికుమార్**





**మహబూబ్‌నగర్, జూలై 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**
దేశ రాజకీయాల్లో విలువలతో కూడిన నాయకత్వానికి ప్రతీకగా నిలిచిన మాజీ కేంద్ర మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ దివంగత సూదిని జైపాల్ రెడ్డి స్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పే ఉద్దేశంతో జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాల (జేపీఎన్సీఈ) ఆధ్వర్యంలో అందజేస్తున్న "జైపాల్ రెడ్డి స్మారక స్ఫూర్తి పురస్కారాలు" విశిష్ట సంప్రదాయంగా నిలుస్తున్నాయని జైపాల్ రెడ్డి ప్రియ శిష్యుడు, కళాశాల చైర్మన్ కె.ఎస్. రవికుమార్ అన్నారు.
జైపాల్ రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా కళాశాల ఆవరణలోని ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో విద్యారంగానికి విశేష సేవలందించిన విశ్రాంత అధ్యాపకులు ఆలూరు గంగయ్య, రావూరి సూర్యనారాయణలకు జైపాల్ రెడ్డి స్మారక స్ఫూర్తి పురస్కారాలు ప్రదానం చేసి, ఒక్కొక్కరికి రూ.25 వేల నగదు చెక్కుతో పాటు సన్మాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ, జైపాల్ రెడ్డి జయంతి, వర్ధంతి సందర్భంగా సమాజానికి విశిష్ట సేవలు చేసిన వ్యక్తులను గుర్తించి ప్రతి ఏడాది ఈ పురస్కారాలను అందజేయడం తమ సంస్థ సంప్రదాయంగా కొనసాగుతోందన్నారు. సమాజ నిర్మాణంలో విశేష కృషి చేసిన వ్యక్తులను గౌరవించడం ద్వారా యువతలో సేవాభావం, విలువల పట్ల గౌరవం పెంపొందుతుందని చెప్పారు.జైపాల్ రెడ్డి దేశం గర్వించదగ్గ మహానేత అని, శారీరక వైకల్యాన్ని అధిగమించి తన ప్రతిభ, మేధస్సుతో అత్యున్నత స్థాయికి ఎదిగిన ఆదర్శ నాయకుడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు శాస్త్రీయ వాదనలతో బలమైన పునాది వేసిన నాయకుల్లో ఆయన ఒకరని పేర్కొన్నారు. 1984 నుంచి జైపాల్ రెడ్డి వద్ద శిష్యరికం చేశానని, తనను దత్తపుత్రుడిగా భావించేవారని రవికుమార్ భావోద్వేగంగా గుర్తు చేసుకున్నారు. ఆయన స్ఫూర్తితోనే 1997లో జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాలను స్థాపించామని, ఈ ఏడాదితో సంస్థ 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతోందని, ఇప్పటివరకు తమ విద్యాసంస్థల ద్వారా సుమారు 30 వేల మంది ఇంజినీర్లు తయారయ్యారని తెలిపారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ, జైపాల్ రెడ్డి రాజకీయాలకు ఒక స్ఫూర్తి అని అన్నారు. ఎన్నికల వరకు మాత్రమే రాజకీయ ప్రత్యర్థులమని, అనంతరం ప్రజల అభివృద్ధే అందరి లక్ష్యమవ్వాలని ఆయన ఆచరణలో చూపించారని పేర్కొన్నారు. జైపాల్ రెడ్డి పేరుతో సమాజానికి సేవ చేసిన ప్రముఖులను సన్మానించడం గొప్ప సంప్రదాయమని, అది ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేస్తోందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జేపీఎన్సీఈ వైస్ చైర్మన్ భాస్కర్, కార్యదర్శి వెంకటరామారావు, ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా. చంద్రశేఖర్, విజిపి సంస్థ ప్రతినిధి నాగేందర్, సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు జగపతిరావు, నస్కంటి వీరన్న, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలల్లో నాణ్యమైన విద్యా పెంపే లక్ష్యం

**- ఎస్‌సీఆర్టీ ఆధ్వర్యంలో - ప్రాథమిక ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ**
**- పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్**

**నాగర్ కర్నూల్ జులై 28 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)**
ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు బలమైన పునాది విద్యను అందించి వారి అభ్యాస సామర్థ్యాలను పెంపొందించడమే ప్రభుత్వ ఉపాధ్యాయుల లక్ష్యమని, నాణ్యమైన విద్యా ప్రమాణాల సాధనలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ఏ. రమేష్ కుమార్ అన్నారు.రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్‌సీఆర్టీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఇన్-సర్వీస్ టీచర్ ట్రైనింగ్ కార్యక్రమంలో భాగంగా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను మంగళవారం డిఇఓ రమేష్ కుమార్ సందర్శించి శిక్షణ తీరును పరిశీలించారు. శిక్షణలో పాల్గొన్న..ఉపాధ్యాయులతో ముఖాముఖి మాట్లాడి బోధనలోఅనుసరించాల్సిన ఆధునిక విధానాలు, విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రాథమిక విద్యే విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాదని, ఆ దశలో అందించే బోధన నాణ్యత విద్యార్థి విద్యా ప్రస్థానాన్ని నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఉపాధ్యాయుడు చిన్నారుల అభ్యాస స్థాయిని నిరంతరం పరిశీలిస్తూ ప్రాథమిక స్థాయి నుంచే చదవడం, రాయడం, లెక్కలు చేయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలను పటిష్టం చేయాలని సూచించారు.
విద్యార్థుల్లో పాఠ్యపుస్తకాల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ప్రతిరోజూ పఠన కార్యక్రమాలను నిర్వహించాలని, పుస్తక పఠన అలవాటు పెంచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. భాషా నైపుణ్యాలు, భావవ్యక్తీకరణ, అర్థగ్రహణ సామర్థ్యం పెరిగితే అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తారని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిని అభ్యాసానికి అనుకూల వాతావరణంగా తీర్చిదిద్దాలని, ప్రతి విద్యార్థి చురుకుగా పాల్గొనే విధంగా బోధన కొనసాగించాలని సూచించారు.
ఎస్‌సీఆర్టీ రూపొందించిన శిక్షణా మాడ్యూళ్లను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకొని వాటిని తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యకలాపాల ఆధారిత బోధన, కథలు, ఆటలు, బొమ్మలు, బోధనా అభ్యాస సామగ్రి వినియోగం ద్వారా చిన్నారుల్లో అభ్యాసంపై ఆసక్తి పెంపొందించాలని అన్నారు. వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి వారికి అదనపు బోధన అందిస్తూ అభ్యాస లోటును తగ్గించాలని తెలిపారు.అనంతరం డీఈఓ అచ్చంపేట మండలంలోని పసుపుల ప్రాథమిక పాఠశాల, బల్మూరు మండలంలోని గట్టుతుమ్మ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థుల అభ్యాస ప్రమాణాలను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. వారి పఠన సామర్థ్యం, రాత, గణిత ప్రాథమిక నైపుణ్యాలను పరిశీలిస్తూ పలు ప్రశ్నలు అడిగి సమాధానాలను తెలుసుకున్నారు.
పాఠశాలల హాజరు, పరిశుభ్రత, తరగతి గది నిర్వహణ, బోధనా విధానం, విద్యార్థుల నోటుపుస్తకాలు, ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళికలు, అభ్యాస పురోగతి నమోదులను పరిశీలించారు. ప్రతి విద్యార్థి నేర్చుకునే స్థాయిని నమోదు చేస్తూ అవసరమైన చోట ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.



## జూరాలకు కొనసాగుతున్న వరద ప్రవాహం

నాగర్ కర్నూల్ : జులై 28 (ప్రజా జ్యోతి)
ప్రియదర్శిని జూరాల జలాషయానికి ఇన్ ఫ్లో కొనసాగుతోంది.మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు జలాశయం నీటిమట్టం 1043.537 అడుగులకు చేరి 8.75 టీఎంసీల నీరు నిలువ ఉంది.ప్రాజెక్టుకు 20 వేల కృసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా విద్యుత్ ఉత్పత్తి,నెట్టెంపాడు,భీమా, కోయిల్ సాగర్ ఎత్తిపోతలు,ఆవిరీ భవనం ద్వారా 31.645 క్యూసెక్కుల నీరు బయటకు వెళుతుం దని అధికారులు తెలిపారు.



## ఉచిత శాస్త్ర చికిత్సతో మహిళకు ఊరట

**-పది కిలోల భారీ కణితి తొలగింపు**



నాగర్ కర్నూల్ : జులై 28 (ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓ మహిళ కడుపులోని సుమారు 10 కిలోల భారీ కణితిని వైద్యులు విజయవంతంగా తొలగిం చారు.ఆర్థిక పరిస్థితి బాగా లేకపో వడంతో డాక్టర్. చెన్నయ్య ఎలాం టి ఫీజు తీసుకోకుండా ఉచితంగా శస్త్ర చికిత్స నిర్వహించారు.ప్రస్తుతం మహిళా ఆరోగ్య పరిస్థితి నిలకడగానె ఉందని డాక్టర్. చెన్నయ్య తెలిపారు.డాక్టర్ చెన్నయ్య సేవా భావాన్ని రోగి కుటుంబ సభ్యులు స్థానికులు అభినందించారు.

## ఎస్సీ సంక్షేమ హాస్టల్‌లో సమస్యలపై పీడీఎస్‌యూ ఆందోళన

**-మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్**



**మల్దకల్ జూలై 28(ప్రజా జ్యోతి):**
మల్దకల్ మండల కేంద్రంలోని ఎస్సీ సంక్షేమ హాస్టల్‌ను పీడీఎస్‌యూ (ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్) నాయకులు సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పీడీఎస్‌యూ మల్దకల్ మండల అధ్యక్షుడు ప్రభువరుణ్ మాట్లాడుతూ,హాస్టల్‌లోని విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నట్లు తెలిపారు.హాస్టల్‌లో బాత్రూమ్‌లలో సరైన వసతులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు చెప్పారు.అదేవిధంగా హాస్టల్‌లో మౌలిక సదుపాయాల కొరత కారణంగా విద్యార్థుల చదువులు,దైనందిన కార్యకలాపాలు ప్రభావితమవుతున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు.విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి హాస్టల్‌లో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు.ముఖ్యంగా బాత్రూమ్‌ల మరమ్మతులు,స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం,ఇతర మౌలిక వసతులను తక్షణమే మెరుగుపరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ మల్దకల్ మండల కార్యదర్శి రాజ్‌కుమార్,హర్షవర్ధన్ పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఢిల్లీలో కేంద్ర మంత్రులు, ఎంపీలకు టీడబ్ల్యూజేఎఫ్ వినతిపత్రాలు





**మహబూబ్ నగర్, జూలై 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర, మహబూబ్ నగర్ జిల్లా నాయకులు కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులను కలిసి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి విజయ్‌కుమార్ తదితరులు మంగళవారం కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి, బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రలను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కోవిడ్ సమయంలో రద్దు చేసిన దేశవ్యాప్తంగా జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్‌లను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. అలాగే రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం అమలు చేయడంతో పాటు, జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టాన్ని పార్లమెంట్‌లో తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సంఘాలకు, సొసైటీలకు ప్రభుత్వ స్థలాల కేటాయింపుపై సుప్రీంకోర్టు తీర్పును పునఃసమీక్షించి, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అన్ని అంశాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయాలు తీసుకునేలా కృషి చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కుంచం శ్రీనివాస్, పర్కాల సమ్మయ్య గౌడ్, కె. రమాదేవి, పద్మనాభరావు, మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి మొులకలపల్లి గోపాల్

# జైపాల్ రెడ్డి సేవలు దేశ రాజకీయాలకు దిక్సూచి

**- ఆముదాలపాడు మిథున్ రెడ్డి**
**- జేపీఎన్ సీ లో మాజీ కేంద్ర మంత్రి ఎస్. జైపాల్ రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**



మహబూబ్‌నగర్, జూలై 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : ఉత్తమ పార్లమెంటేరియన్, మాజీ కేంద్ర మంత్రి దివంగత ఎస్. జైపాల్ రెడ్డి సేవలు దేశ రాజకీయ చరిత్రలో చిరస్మరణీయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని ధర్మాపూర్‌లో గల జయప్రకాష్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో మాజీ కేంద్ర మంత్రి ఎస్. జైపాల్ రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల ఛైర్మన్ కె.ఎస్. రవికుమార్ ఆహ్వానం మేరకు హాజరైన మిథున్ రెడ్డి, కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జైపాల్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జైపాల్ రెడ్డి తెలంగాణకే కాకుండా దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప పార్లమెంటేరియన్ అని కొనియాడారు. విలువలతో కూడిన రాజకీయాలు, ప్రజాస్వామ్యంపై అచంచల విశ్వాసం, దేశాభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధత నేటి రాజకీయ నాయకులు, యువతకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

పార్లమెంటరీ సంప్రదాయాల పట్ల ఆయన చూపిన గౌరవం, స్పష్టమైన ఆలోచనా విధానం, అద్భుతమైన వాగ్ధాటి, ప్రజా సమస్యల పరిష్కారానికి చేసిన కృషి ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు. జైపాల్ రెడ్డి ఆశయాలను, ప్రజాసేవా స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని మిథున్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం విద్యారంగానికి విశేష సేవలందించిన విశ్రాంత అధ్యాపకులు రావూరి సూర్యనారాయణ, ఆలూరి గంగయ్యలకు "స్మారక స్ఫూర్తి పురస్కారాలు" అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని దివంగత జైపాల్ రెడ్డికి ఘన నివాళులు అర్పించారు.

# బీసీ మహిళా మేయర్‌కు అవమానమా.?..

**అగ్రవర్ణ అహంకారానికి ఇది నిదర్శనం"**
**- మేయర్ పేరును తొలగించడం మహిళా సాధికారతకు విరుద్ధం : పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం**

**మహబూబ్‌నగర్, జూలై 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

మహబూబ్‌నగర్ నగరంలోని 39వ డివిజన్‌లో నిర్మించిన వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం సందర్భంగా నగర మేయర్ మమత పేరు లేకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు తాయప్ప మాట్లాడుతూ, ప్రజల చేత ఎన్నుకోబడిన బీసీ మహిళా మేయర్ పేరును శిలాఫలకంలో చేర్చకుండా ఎమ్మెల్యే, డిప్యూటీ మేయర్ పేర్లను మాత్రమే పొందుపరచడం అగ్రవర్ణ ఆధిపత్యానికి నిదర్శనమని ఆరోపించారు. మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు మేయర్‌కు అధికారిక బాధ్యత ఉన్నప్పటికీ, ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె పేరును విస్మరించడం బీసీలను, ముఖ్యంగా మహిళలను అవమానించడమేనని అన్నారు. వేదికలపై ఊకదంపుడు ఉపన్యాసాలు ఉదరగొడుతూ మహిళా సాధికారత, సమాన అవకాశాల గురించి గొప్పలు చెప్పే ఈ నాయకులు ఆచరణలో మాత్రం వాటిని పాటించడం లేదని విమర్శించారు. "పాలమూరు గడ్డపై బీసీ మహిళ మేయర్ అయినందుకే ఈ వివక్ష చూపిస్తున్నారా.?" అని తాయప్ప ప్రశ్నించారు. ఇటువంటి ఘటనలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి, సామాజిక న్యాయానికి విరుద్ధమని పేర్కొన్నారు.

**బీసీ విద్యార్థి సంఘం డిమాండ్లు**

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఎంఎస్ఆర్ బీసీ మహిళా మేయర్ మమతకు, మహిళా లోకానికి, బీసీ వర్గాలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. వాటర్ ట్యాంక్‌పై ఉన్న ప్రస్తుత పేర్లను తొలగించి, మేయర్ పేరుతో కొత్త శిలాఫలకాన్ని ఏర్పాటు చేయాలి. పాలమూరుతో పాటు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బీసీలపై ఇలాంటి వివక్షాణత్మక ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం, బీసీ వర్గాల గౌరవాన్ని కించపరిచే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించింది.




# కృష్ణా నది ముంపు ప్రాంతానీ పరిశీలించిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**కృష్ణా జులై 28 (ప్రజా జ్యోతి)**

కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణా నది పరివాహక ముంపు ప్రాంతమైన వాసునగర్ ను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐ పి ఎస్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మక్తల్ సీఐ రామ్ లాల్, కృష్ణ ఎస్ఐ ఎస్.ఎం. నవీద్‌తో కలిసి ముంపు పరిస్థితులు, నది ప్రవాహం, గ్రామంలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల పై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎగువన ఉన్న కర్ణాటక లోని నారాయణపూర్ డ్యాం నుంచి వరద నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముప్పు ఉన్న ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ, అవసరమైతే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

పోలీస్, రెవెన్యూ మరియు ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే స్పందించి ప్రజలకు సహాయం అందించేలా సిద్ధంగా ఉండాలని సూచించారు. నది తీర ప్రాంతాలకు ప్రజలు అనవసరంగా వెళ్లకూడదని, వరద ప్రవాహాన్ని చూడడానికి లేదా సెల్ఫీలు తీసుకోవడానికి నది వద్దకు చేరవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా చిన్నారులను నది ఒడ్డుకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.

# బైక్ అదుపు తప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు



**చిన్నంబావి, జులై 28 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం సమీపంలో మంగళవారం బైక్ అదుపుతప్పి ప్రమాదానికి గురికావడంతో మియాపూర్ గ్రామానికి చెందిన జేసీబీ డ్రైవర్ మనోజ్ గాయపడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు, పోలీస్ స్టేషన్ సమీపంలో బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడిపోయింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న ఈఎంటీ పరశు రాం, పైలట్ వేణు గాయపడిన మనోజ్‌కు ప్రథమ చికిత్స అందించి, అనంతరం మెరుగైన వైద్యం కోసం కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలు

**- సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు**

కోయిలకొండ, జూలై 28 (ప్రజా జ్యోతి): కోయిలకొండ మండల కేంద్రంలోని శ్రీ పోచమ్మ అమ్మవారి బోనాల వేడుకలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా అలంకరించిన బోనాలను మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు నెలకొనాలని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ప్రార్థించారు. బోనాల ఊరేగింపులో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంతో అమ్మవారికి జైజైధ్వానాలు చేశారు. గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు వేడుకల్లో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



# అర్ధరాత్రి అప్రమత్తతతో వ్యక్తి ప్రాణాలు కాపాడిన రాజాపూర్ పోలీసులు

**– సాంకేతిక పరిజ్ఞానంతో లొకేషన్ ట్రేస్ చేసి ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకున్న పోలీసు సిబ్బంది**

**– విధి నిర్వహణలో అప్రమత్తత కనబరిచిన రాజాపూర్ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ జానకి.**

**మహబూబ్‌నగర్, జూలై 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

: మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ పోలీసుల సమయస్ఫూర్తి, అప్రమత్తతతో ఓ వ్యక్తి ప్రాణాలు నిలబడ్డాయి. అర్ధరాత్రి సమయంలో నిర్వహిస్తున్న సాధారణ పెట్రోలింగ్‌లో భాగంగా పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న వ్యక్తిని గుర్తించి సురక్షితంగా కాపాడారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జూలై 27/28 మధ్యరాత్రి ఒంటి గంట సమయంలో రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన టంకరి రాజేష్ కుటుంబ కలహాల కారణంగా ఇంటి నుంచి వెళ్లిపోయి తన భార్యకు ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తెలిపాడు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన అతని భార్య ఇద్దరు చిన్నారులతో కలిసి భర్త కోసం వెతుకుతుండగా, విధుల్లో ఉన్న బ్లూ కోల్ట్ సిబ్బందికి కనిపించింది.పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పీసీ–1170 సత్యనారాయణ గౌడ్ ఆమె నుంచి వివరాలు తెలుసుకుని రాజేష్ మొబైల్ నంబర్‌ను సేకరించి వెంటనే రాజాపూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌కు సమాచారం అందించారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రాజేష్ ఉన్న ప్రాంతాన్ని గుర్తించిన అనంతరం పీసీ–1170 సత్యనారాయణ గౌడ్, హోంగార్డ్–639 ఖాజా ఖలీముద్దీన్, పెట్రోల్



మొబైల్ డ్రైవర్ హోంగార్డ్–665 నరేందర్ వెంటనే అక్కడికి చేరుకుని రైల్వే పట్టాలపై ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న రాజేష్‌ను సురక్షితంగా రక్షించారు. అనంతరం రాజేష్‌కు కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. సమయస్ఫూర్తితో స్పందించి విలువైన ప్రాణాన్ని కాపాడిన రాజాపూర్ పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ దరావత్ జానకి అభినందించారు. ఇలాంటి మానవతా దృక్పథంతో విధులు నిర్వహించడం పోలీసు శాఖకు గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు లేదా వ్యక్తిగత ఒత్తిళ్లు జీవితానికి ముగింపు కాదని, ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని అన్నారు. ఆత్మహత్య శాశ్వత పరిష్కారం కాదని, ఇలాంటి ఆలోచనలు వచ్చినప్పుడు వెంటనే కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. సమయానికి తీసుకున్న సరైన నిర్ణయం ఒక విలువైన ప్రాణాన్ని కాపాడగలదని ఆమె పేర్కొన్నారు.

## 10వ పోలీస్ బెటాలియన్‌లో వార్షిక క్రీడలు

**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) జులై 28:**

జోగులాంబ గద్వాల జిల్లా బీచుపల్లి 10వ తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్లో మూడు రోజుల పాటు నిర్వహించిన వార్షిక క్రీడలు--2026 స్పోర్ట్స్ మీట్2026 మంగళవారం ఘనంగా ముగిశాయి.ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు,జిల్లా జాయింట్ కలెక్టర్ నర్సింగ్ రావు పాల్గొన్నారు.కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ ఎం. జయరాజు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన అధికారులు, సిబ్బంది మరియు వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ట్రోఫీలు, పతకాలు,ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు మాట్లాడుతూ,క్రీడలు మనిషి జీవితంలో విడదీయరాని భాగం. అవి కేవలం శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక ప్రశాంతత,క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సమయపాలన,జట్టు స్ఫూర్తి మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి.పోలీసు ఉద్యోగం అత్యంత సవాళ్లతోకూడుకున్నది.అలాంటి విధుల్లో సమర్థవంతంగా పనిచేయాలంటే ప్రతి పోలీసు ఉద్యోగి నిత్యం వ్యాయామం చేస్తూ క్రీడల్లో పాల్గొనాలి. గెలుపు,ఓటములు సహజం.పోటీలో పాల్గొనడం,అత్యుత్తమ ప్రతిభను కనబరచడం, క్రీడా స్ఫూర్తిని నిలబెట్టడం నిజమైన విజయం.ఇటువంటి వార్షిక క్రీడలు పోలీసు సిబ్బందిలో ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్నిపెంపొందించడంతో పాటు పరస్పర ఐక్యత,స్నేహభావం మరియు సేవా నిబద్ధతను మరింత బలోపేతం చేస్తాయి అనిఅన్నారు.అనంతరం బెటాలియన్ కమాండెంట్ ఎం.జయరాజు మాట్లాడుతూ,మూడు రోజుల పాటు జరిగిన క్రీడా పోటీల్లో క్రమశిక్షణతో పాల్గొని విజయవంతం చేసిన అధికారులు,సిబ్బంది, క్రీడాకారులు మరియు కార్యక్రమంవిజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా, మహిళలు మరియు కుటుంబ సభ్యుల కోసం నిర్వహించిన ప్రత్యేక క్రీడా పోటీలకు లభించిన విశేష స్పందన పట్ల







సంతోషం వ్యక్తం చేస్తూ,ఇలాంటి కార్యక్రమాలు కుటుంబాల మధ్య అనుబంధాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ వార్షిక క్రీడలు బెటాలియన్‌లో క్రీడా స్ఫూర్తిని,శారీరక దృఢత్వాన్ని,ల్మానసిక ఉత్సాహాన్ని,ఐక్యతను మరియు సౌభ్రాతృత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ విజయవంతంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ లు పార్థసారథి రెడ్డి పాణి వెంకటరమణ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రాజు నరసింహారాజు ఆర్పి సింగ్ శ్రీనివాస్ తిరుపతి రాజేశం బెటాలియన్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్ ఇతర అధికారులు సిబ్బంది,కుటుంబ సభ్యులు మరియు ఇతర ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్కూర్‌లో ఎంపీడీవో ఆకస్మిక తనిఖీలు

**–ఇందిరమ్మ ఇళ్లు,సోక్‌పిట్ల నిర్మాణాలను పరిశీలన**

**మల్దకల్ జూలై 28(ప్రజా జ్యోతి):**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని ఎల్కూర్ గ్రామంలో మంగళవారం ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేస్తున్న కమ్యూనిటీ సోక్‌పిట్ల (సామాజిక ఇంకుడు గుంతలు) పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని,నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.నిర్మాణాల పురోగతిని పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేసి,లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా గ్రామాల్లో మురుగునీరు రహదారులపై నిల్వ ఉండకుండా,భూగర్భ జలాల మట్టం పెరిగేలా నిర్మిస్తున్న కమ్యూనిటీ సోక్‌పిట్ల పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎల్కూర్ గ్రామ సర్పంచ్ వినోద్ కుమార్,పంచాయతీ కార్యదర్శి సుభావతి,గ్రామ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



**మల్దకల్ జూలై 28(ప్రజా జ్యోతి):**

వాతావరణ సమతుల్యత,పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని బిజ్వారం గ్రామ సర్పంచ్ వై.శైలజ శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు.జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలోని వాల్మీకి గ్రౌండ్‌లో మంగళవారం సర్పంచ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ స్వయంగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామపంచాయతీ పరిధిలోని ఖాళీ స్థలాలన్నింటిలో మొక్కలు నాటి బిజ్వారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చాపలకండ్ల కర్రెన్న,గ్రామపంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి,గ్రామ యువకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

**వడ్డేపల్లి జూలై 28(ప్రజా జ్యోతి)**



:వడ్డేపల్లి మండల పరిధిలోని కోయిల్‌దిన్నె గ్రామ శివారులోని వ్యవసాయ పొలాల వద్ద పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించారు.ఎస్సై నాగశేఖర్ రెడ్డికి అందిన సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం పోలీసు బృందం దాడి చేపట్టింది.ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న 11 మందిలో ఐదుగురిని అదుపులోకి తీసుకోగా,మరో ఆరుగురు అక్కడి నుంచి పరారయ్యారు.పరారీలో ఉన్న వారిపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.అరెస్టు చేసిన వారి వద్ద నుంచి పేకముక్కలు,రూ.5,400 నగదు,నాలుగు ద్విచక్ర వాహనాలు,ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితులపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.గ్రామాల్లో ఎక్కడైనా పేకాట,జూదం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై నాగశేఖర్ రెడ్డి ప్రజలను కోరారు.ఇలాంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు.

## నర్వలో సీసీ డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభం

**వైబ్రేషన్ పిన్ లేకుండానే కొనసాగిన కాంక్రీట్ డ్రైనేజీ పనులు అధికారుల పర్యవేక్షణ లేదు**

**నర్వ జూలై 29 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఆరు నెలల క్రితం మంజూరైన సీసీ డ్రైనేజీ పనులను మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు, అట్టి పనులు ఎట్టకేలకు. ఇటీవల గ్రామ సర్పంచ్ హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి , మంగళవారం. ఏజాక్షితో కాంక్రీట్ పనులు, చేపట్ట సీసీ డ్రైనేజీ నిర్మాణ సైడ్ వాల్స్ లను నిర్మించారు, గోడలు ప్రతిష్టంగా ఉండాలంటే తప్పనిసరిగా వైబ్రేషన్ పిన్నును ఆడించాలి, వాడకుండానే కాంక్రీటు పనులు కొనసా గాయి, పనుల వద్ద కాంక్రీట్ కూరుకోవడానికి వైబ్రేషన్ పిన్ని ఎందుకు వాడలేదని గ్రామస్తులు అడగగా అక్కడ పనులు చేయించే సిబ్బంది మాట్లాడుతూ వైబ్రేషన్ చెడిపోయిందని రిపేర్ కి ఇచ్చామని తెలిపారు, ఇలా అస్తవ్యస్తంగా కాంక్రీట్ పనులు జరిగాయి. పనులు జరుగుతుండగా సంబంధిత, ఏ ఒక్క అధికారి కూడా పర్యవేక్షించ కపోవడం శోచనీయం



# శిథిల హాస్టల్‌లో విద్యార్థుల బతుకులు..!

**- డైనింగ్ హాల్‌లోనే నిద్రిస్తున్న ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులు**
**- ప్రభుత్వం వెంటనే కొత్త భవనం నిర్మించాలి**
**- బిజేవైయం రాష్ట్ర ఉపాధ్యక్షులు సిరిసాల సాయినాథ్**

**వనపర్తి ప్రతినిధి, జూలై 28 (ప్రజాజ్యోతి):**
ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని బిజేవైయం రాష్ట్ర ఉపాధ్యక్షులు సిరిసాల సాయినాథ్ ఆరోపించారు. సోమవారం వనపర్తి జిల్లా ఖిల్లా ఘన్‌పూర్ మండలంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను సందర్శించిన ఆయన, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ బాలుర హాస్టల్ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు గదుల్లో ఉండలేక డైనింగ్ హాల్‌లోనే నిద్రిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవనం స్లాబ్ నుంచి పెచ్చులు ఊడిపడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోననే భయంతో విద్యార్థులు కాలం గడుపుతున్నారని అన్నారు. వారి ప్రాణాలకు ముప్పు ఏర్పడినా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే హాస్టల్‌ను సందర్శించి పరిస్థితిని పరిశీలించాలని, విద్యార్థులకు నూతన హాస్టల్ భవనాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు. హాస్టల్ సమస్యలపై పలుమార్లు అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాన్ని వెంటనే కూల్చివేసి ఆధునిక





సౌకర్యాలతో కొత్త హాస్టల్ భవనం నిర్మించాలని బీజేపీ తరఫున డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు చేపట్టకపోతే విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ బీజేపీ మండల అధ్యక్షుడు బుచ్చిబాబు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కొరిగేల గోపి, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రాంచందర్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్, షాపూర్ మాజీ సర్పంచ్ బాలాంజనేయులు గౌడ్, బీజేపీ నాయకులు వెంకటేష్, రాజు, ఈదమ్మ ఆంజనేయులు, బండారి రాజు, సత్యం, గోపాల్ రెడ్డి, అనిల్ సాక, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేస్తున్న 'రైతు నేస్తం'!

**-రైతులతో కలిసి 100వ,ఎపిసోడ్ వీక్షించిన జిల్లా కలెక్టర్**
**-శాస్త్రీయ వ్యవసాయమే ప్రభుత్వ లక్ష్యం**
**-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

**నాగర్ కర్నూల్ : 28 జులై (ప్రజా జ్యోతి)**
రైతులకు వ్యవసాయరంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేయడం,మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుపై అవగాహన కల్పించి వ్యవసాయంలో శాస్త్రీయ విధానాలను ప్రోత్సహించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నరైతు నేస్తం'కార్యక్రమం విజయవంతంగా 100 వ,ఎపిసోడ్ ను పూర్తిచే సుకుంది.నాగర్ కర్నూలు జిల్లాలోని కోడేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులు, ప్రజాప్రతినిధులు,వ్యవసాయశాఖ అధికారులురైతులతోకలిసి 100వ,ఎపిసోడ్ ను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ వీక్షించారు. అనంతరంరైతు నేస్తం కార్యక్రమం 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని రైతులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు సరైన సమయంలో సరైన సాంకేతిక సలహాలు అందించడంతో వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పులు తీసుకురావచ్చని, రైతులు సంప్రదాయ సాగు విధానాలతో పాటు శాస్త్రీయ పద్ధతులను అవలంబిస్తే ఉత్పాదకత పెరగడంతో పాటు సాగు వ్యయాన్ని కూడా తగ్గించుకోవచ్చని అన్నారు.ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,రైతుల ఆదాయాన్ని పెంచేందుకు వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని,వాటిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ప్రతి మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తలు,నిపుణులు,వ్యవసాయ అధికారులు నేరుగా రైతులతో మాట్లాడి పంటల సాగు,తెగుళ్ల నివారణ,వాతావరణ మార్పులు, నీటి యాజమాన్యం,వ్యవసాయ యాంత్రీకరణ, ఉద్యాన పంటలు,పశుసంవర్ధక రంగం,మత్స్యశాఖ,ప్రకృతి వ్యవసాయం,సేంద్రీయ సాగు, విలువ ఆధారిత వ్యవసాయం వంటి అనేక అంశాలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నారన్నారు.జిల్లాలోరైతు నేస్తం కార్యక్రమానికి విశేషమైన ఆదరణలభిస్తోందని ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన 100 ఎపిసోడ్ల ద్వారా దాదాపు లక్షన్నర మంది రైతులకు వ్యవసాయ సాంకేతిక అంశాలపై శిక్షణ,అవగాహన కల్పించడం జరిగిందని రైతులు తమ సందేహాలను నేరుగా నిపుణులను అడిగి నివృత్తి చేసుకునే అవకాశం కల్పించడం వల్ల ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా మారిందని కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ రాష్ట్రస్థాయి రైతు నేస్తం కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల సాగు విధానాలను మార్చుకోవాల్సిన అవసరాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ శాఖ అధికారులకు, శాస్త్రవేత్తలకు వివరిస్తూ అధిక దిగుబడులు సాధించేందుకు శాస్త్రీయ సూచనలను పాటించాలని,వ్యవసాయ అధికారులు రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ అవసరమైన సలహాలు,సేవలందించాలని కోరారు. రైతు నేస్తం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన ప్రగతిశీల రైతులు చీమర్ల వీరారెడ్డి, శెట్టిపల్లి లోకేశ్వర్,గడ్డంపల్లి బాలరాజులను జిల్లా కలెక్టర్ శాలువాలతో సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేసి,వ్యవసాయ రంగంలో వినూత్న పద్ధతులను అనుసరిస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నందుకు కలెక్టర్ అభినందించి రైతులకు నిరంతరం సేవలందిస్తూ వ్యవసాయ శాఖ కార్యక్రమాల అమలులో కీలకపాత్ర పోషిస్తున్న కొమ్ము జనకిరాములు (ఏఈఓ గంట్రావుపల్లె), అజ్జమోని రాధిక (ఏఈఓ, తెల్కపల్లి)లను కూడా ఘనంగా కలెక్టర్ సన్మానించి రైతులకు క్షేత్రస్థాయిలో సాంకేతిక సూచనలు చేస్తూ పంటల ఎంపికలో స్థానిక వాతావరణ పరిస్థితులను తప్పనిసరిగా పరిగణలోకి తీసుకొని, వ్యవసాయాధికారుల సలహాలు పాటించాలని రైతులకు సూచించారు. వర్షపాతం తగ్గిన పరిస్థితుల్లో నీటి వృథాను నివారిస్తూ ప్రతి నీటి బొట్టును సమర్థవంతంగా వినియోగించుకోవాలని,వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను వినియోగించడం ద్వారా పంటల నష్టాలను తగ్గించడంతో పాటు అధిక దిగుబడులను సాధించే అవకాశం ఉంటుందని రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వారం వారం రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలు,వివిధ శాఖల నిపుణులు, వ్యవసాయ శాఖ ధికారులు ప్రత్యక్షంగా సాంకేతిక సూచనలు అందించడం వల్ల గ్రామీణ స్థాయిలో రైతుల్లో శాస్త్రీయ వ్యవసాయంపై అవగాహన పెరుగుతోందని,ఈ కార్యక్రమం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు వెంటనే పరిష్కార మార్గాలు లభించి ఆధునిక పద్ధతులఅమలు విస్తరిస్తోందని,భవిష్యత్తులోనూ రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విస్తృతంగారైతునేస్తం కార్యక్రమాలను నిర్వహిస్తూ వ్యవసాయం,ఉద్యాన,పశుసంవర్ధక,మత్స్య, అనుబంధ రంగాలకు సంబంధించిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేస్తామని వ్యవసాయ శాఖాధికారి చంద్రశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్, కొల్లాపూర్ ఆర్టికల్చర్ అధికారి లక్ష్మణ్,సర్పంచ్, కొల్లాపూర్ఏడీఏ చిన్న హుస్సేన్,కోడేరు వ్యవసాయాధికారి జ్యోతి, పెద్దకొతపల్లి వ్యవసాయ అధికారి శిరీష, వ్యవసాయ విస్తరణ అధికారి మధుసూదన్ రెడ్డి, వ్యవసాయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## వడ్డేపల్లి బీజేపీ ఓబీసీ మోర్చా మండల కమిటీ ఏర్పాటు



**వడ్డేపల్లి జూలై 28(ప్రజా జ్యోతి)**
:వడ్డేపల్లి మండల కేంద్రం శాంతినగర్‌లో బుధవారం మండల బీజేపీ అధ్యక్షుడు బోయ నాగరాజు ఆధ్వర్యంలో బీజేపీ ఓబీసీ మోర్చా మండల కమిటీని ఏర్పాటు చేశారు.అలంపూర్ నియోజకవర్గ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి రాజగోపాల్ నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా పరుశరాముడు,ప్రధాన కార్యదర్శిగా తనగల నరేష్‌ను నియమించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవదాస్ నాయుడు నూతన కమిటీని ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పార్టీ పదవులు పొందిన ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడి సేవలందించిన కార్యకర్తలకే పదవులు దక్కుతాయని,పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసిన వారే పదవులకు అర్హులని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగ మల్లయ్య,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పైపాడు వెంకటేశ్వర్లు,జిల్లా కార్యవర్గ సభ్యుడు అశోక్,మండల ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర,బీజేపీ యువ మోర్చా (బీజేవైఎం) మండల అధ్యక్షుడు వెంకటరాములు,అలంపూర్ మాజీ మండల అధ్యక్షుడు జగన్,రాముడు,శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో యువకుడికి అండగా శ్రీ రామాంజనేయ యూత్ 20 వేల ఆర్థిక సాయం.



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**
మండల కేంద్రానికి చెందిన వడ్డే రాము అచ్చంపేటకు ద్విచక్ర వాహనంపై వెళు తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు ప్రమాదంలో అతని కాలు విరిగి మోకాలు పై భాగంలో ఎముక బయటకు రావడంతో మెరుగైన వైద్యం కోసం అధిక ఖర్చు అవసరమైంది రాము కుటుంబాన్ని తెలుసుకున్న శ్రీ రామాంజనేయ యూత్ సభ్యులు మానవత దృక్పథంతో స్పందించి 20 వేల రూపాయలు ఆర్థిక సాయంని కుటుంబ సభ్యులకు అందజేశారు భవిష్యత్తులో కూడా సహకారం ఉంటుందని హామీ ఇస్తూ రాము కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నరేష్ కార్యదర్శి వెంకటేష్ సభ్యులు సురేష్ శివ బాబు మహేష్ శివ శంకర్ లక్ష్మణ్ నరేష్ శశాంక్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులకు మూడు రోజుల సమగ్ర శిక్షణ ప్రారంభం.

**విపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో తెలంగాణ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎఫ్ ఎల్ ఎన్ అంశంపై రెండో విడత మూడు రోజుల సర్వీస్ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి నరసింహ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ఆంగ్లం గణితంలో విద్యార్థులు చదవడం రాయడం సంఖ్య జ్ఞాన నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ఆధునిక బోధన పద్ధతులు కార్యాచరణ ఆధారిత అభ్యాసం మూల్యాంకన విధానాలపై శిక్షణ అందిస్తామని తెలిపారు ఈ శిక్షణతో విద్యార్థుల అభ్యాసన ఫలితాలు మెరుగుపరతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో శిక్షణ నిర్వాహకులు స్వామి సంతోష్ రామకృష్ణ సిఆర్పి వెంకటేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# చిట్యాల-గజరం దొడ్డి బ్రిడ్జి నిర్మాణం పనులలో వేగం పెంచాలి

**-గజరం దొడ్డి బ్రిడ్జి నిర్మాణం ఈ ప్రాంత ప్రజల కల**

**-రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 28 (ప్రజా జ్యోతి):**

గజరం దొడ్డి రోడ్డు కమ్ బ్రిడ్జి కమ్ బారేజ్ నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అధికారులను ఆదేశించారు. మంగళవారం నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని చిట్యాల గ్రామం వద్ద వాగుపై రూ.20 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న చిట్యాల--గజరం దొడ్డి బ్రిడ్జి కమ్ బారేజ్ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించిన మంత్రి, సంబంధిత అధికారులను అడిగి పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేసి వంతెనను వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లు, ఇంజినీర్లకు సూచించారు.

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ వంతెన నిర్మాణం చేపడుతున్నామని అధికారులు మంత్రికి వివరించారు. దశాబ్దాలుగా గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా చిట్యాల నుంచి గజరం దొడ్డి, మందిపల్లి, కొల్పూరు, ముడుమాల్ తదితర గ్రామాలకు వెళ్లే ప్రజలు వాగు కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి తెలిపారు. వర్షాకాలంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయేవని, రైతులు తమ వ్యవసాయ పొలాలకు వెళ్లలేక ఇబ్బందులు పడాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ప్రజలు, రైతుల సమస్యలను పరిష్కరించేందుకే



ప్రజా ప్రభుత్వం చిట్యాల--గజరం దొడ్డి రోడ్డు కమ్ బారేజ్ నిర్మాణానికి రూ.20 కోట్లు కేటాయించిందని తెలిపారు. పనుల్లో మరింత వేగం పెంచి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే రైతులతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు చిట్యాల, గజరం దొడ్డి మీదుగా కర్ణాటకలోని రాయచూరుకు సులభంగా వెళ్లే అవకాశం కలుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ మధుసూదన్ రెడ్డి,చిట్యాల గ్రామ సర్పంచ్ రహమత్ పాషా, మాగనూర్ మండల అధ్యక్షులు శివరాం రెడ్డి,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల డిజిటలైజేషన్ లో వేగం పెంచాలి

**-పారదర్శక ఓటరు జాబితా రూపొందించాలి**

**-ఓటరు జాబితాను తప్పులు లేకుండా రూపొందించాలి**

**-మరణించిన వారి పేర్లు నిబంధన ప్రకారం తొలగించాలి**

**-జిల్లా కలెక్టర్.హేమంత్ కేశవ్ పాటిల్**

**నాగర్ కర్నూల్ : జులై 28 (ప్రజా జ్యోతి)**

ఓటర్ల డిజిటలైజేషన్ లో వేగన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు.నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కోడేరు మండలం పస్పుల గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటేన్సివ్ రివిజన్ ఓటరు జాబితా డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని డిజిటలైజేషన్ కేంద్రాలను సందర్శించి,బూత్ స్థాయి అధికారులు నిర్వహిస్తున్న డిజిటలైజేషన్ పనులను నిశితంగా పరిశీలించి ఓటర్ల వివరాల నమోదు, మ్యాపింగ్,పెండింగ్ దరఖాస్తులు,వలస వెళ్లిన ఓటర్లు,మరణించిన ఓటర్ల వివరాల నమోదుపై అధికారులతో మాట్లాడి పురోగతిని తెలుసుకున్నారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటరు వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించి డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని,ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందేవిధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,నిర్లక్ష్యానికి తావివ్వకుండా ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.గ్రామంలోని 71వ, పోలింగ్ కేంద్రంలో మొత్తం 1,116 మంది ఓటర్లు ఉండగా,ఇప్పటికి 938మంది ఓటర్ల వివరాలను డిజిటలైజేషన్ చేసి84 శాతం పూర్తి చేసినట్లు అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు.అలాగే 72వ,పోలింగ్ కేంద్రంలో మొత్తం 852 మంది ఓటర్లు ఉండగా, 727 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజేషన్‌చేసి 85 శాతం ప్రక్రియ పూర్తఇందని తెలిపారు.వివరాలను పరిశీలించి మిగిలిన ఓటర్ల సమాచారాన్ని వేగంగా నమోదు చేసి నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసి రెండు పోలింగ్



కేంద్రాల పరిధిలో ఇంకా ఎంత మంది ఓటర్ల మ్యాపింగ్ పెండింగ్‌లో ఉంది,దీర్ఘకాలంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి వివరాలు,మరణించిన ఓటర్ల వివరాలు ఎన్నికల నిబంధనల ప్రకారం తొలగించేందుకు అవసరమైన ఆధారాలను సేకరించారా అని అరా తీశారు.ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ పెండింగ్‌లోని వివరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని వలస వెళ్లిన వారిని ఫోన్ ద్వారా సంప్రదించి వివరాలను సేకరించాని,అవసరమైతే కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం పొందాలన్నారు.అదేవిదంగా మరణించిన ఓటర్లకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను సేకరించి ఎన్నికల నిబంధనల ప్రకారం నమోదు చేసి ఎటువంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా పూర్తి జాగ్రత్తలు పాటించాలని, ఓటర్ల వివరాలనమోదులో ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని, ప్రతి నమోదును మరోసారి పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని బీఎల్‌వోలకు సూచించారు.డిజిటలైజేషన్ ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయకుండా,పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన ఆగస్టు 3వ,తేదీలోగా 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి అయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని,ప్రతి పోలింగ్ కేంద్రంలో రోజువారీ పురోగతిని పర్యవేక్షిస్తూ లక్ష్య సాధన దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ జమీల్,ఆర్.ఐ సురేందర్,బూత్ స్థాయి అధికారులు ఉన్నారు.

# కర్ణాటక మాజీ మంత్రి బోసురాజుతో మంత్రి వాకిటి శ్రీహరి భేటీ

**కొల్పూరు --కుర్తికొండ బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ నిర్మాణంపై కీలక చర్చ**

**కృష్ణా జులై 28 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి బోసురాజుతో రాయచూరు లో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ.,కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల అభివృద్ధికి కీలకమైన కొల్పూరు --కుర్తికొండ బ్రిడ్జ్ కమ్ బ్యారేజీల నిర్మాణంపై విస్తృతంగా చర్చించారు.

కృష్ణా నదిపై ప్రతిపాదిత బ్రిడ్జ్ కమ్ బ్యారేజీల నిర్మాణం ద్వారా రెండు రాష్ట్రాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు సాగు, తాగునీటి అవసరాలకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రాజెక్టుల అమలుకు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఇరువురు నేతలు ఆకాంక్షించారు. సాధ్యమైనంత తొందరగా ఈ ప్రాజెక్ట్ ను ముందుకు తీసుకెళ్లాలని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. మంత్రి గారి వెంట కృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజప్ప గౌడ , సీనియర్ నాయకులు రాజప్ప గౌడ , ఆనంద్ గౌడ్ , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ , కృష్ణ మూర్తి , కీరప్ప పాటిల్ , రవి పాటిల్ , సోమ సంతోష్ , నాగేశ్వర్ రావు ఉన్నారు.



# మండల పరిషత్ కార్యాలయంలో 'జలసిరి'పై అవగాహన



**చిన్నంబావి, జూలై 28 (ప్రజా జ్యోతి)**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల అధికారుల సమావేశంలో 'జలసిరి' కార్యక్రమం నిర్వహించారు.మండల అభివృద్ధి అధికారి ఎంపీడీఓ సుర్ణ ఆదర్శ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీవో, ఏపీఓ ధనుంజయ రాజు, ఏపీఎం, సీసీలు, టీఏలు, పీఎస్‌లు, గ్రామ సంఘాల నాయకులు, విఓఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు తమ భూముల్లో ఫార్మ్ పాండ్స్ (నీటి గుంతలు) ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఫార్మ్ పాండ్స్ ద్వారా భూగర్భ జలాలు పెరగడంతో పాటు చేపల పెంపకం, పాడి పశువుల పెంపకం, కూరగాయల సాగు, తోటల పెంపకానికి అనుకూలంగా ఉంటాయని తెలిపారు.మహిళా సంఘాల ద్వారా చేపల పెంపకం, పాడి పశువుల పెంపకం తదితర జీవనోపాధి కార్యక్రమాలకు రుణాలు అందిస్తున్నట్లు వివరించారు. ప్రతి మహిళా సంఘ సభ్యురాలు తమ ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జల సంరక్షణకు ప్రతి కుటుంబం బాధ్యతగా ముందుకు రావాలని అధికారులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# డ్రై డేతో డెంగ్యూ నివారణకు కృషి- 'క్యాచ్ ది రైన్'పై ప్రజలకు అవగాహన

వడ్డేపల్లి జూలై 28(ప్రజా జ్యోతి):ప్రజారోగ్య పరిరక్షణతో పాటు డెంగ్యూ,మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణ లక్ష్యంగా వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో మంగళవారం "డ్రై డే"కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి మంజుల ధర్మ,వార్డు కౌన్సిలర్ జయశ్రీ, మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ అధికారులు,సిబ్బంది,ఆశా వర్కర్లు,కాలనీ వాసులు పాల్గొన్నారు.వారు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు డెంగ్యూ,మలేరియా నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా"క్యాచ్ ది రైన్"కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటి సంరక్షణ,ఇంకుడు గుంతల ఏర్పాటు,భూగర్భ జలాల పరిరక్షణ యొక్క ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించారు.కార్యక్రమంలో భాగంగా వార్డులోని మురికి కాలువలను శుభ్రం చేయించి,బ్లీచింగ్ పౌడర్ చల్లి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.ప్రతి మంగళవారం, శుక్రవారం"డ్రై డే"ను తప్పనిసరిగా పాటించాలని,కూలర్లు,డ్రమ్‌లు,బకెట్లు,పూల కుండీలు,పాత టైర్లు తదితర వాటిలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు.అలాగే ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, మున్సిపాలిటీ చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన,ఆరోగ్యవంతమైన వడ్డేపల్లి నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొంటూ,ప్రతి కుటుంబం"డ్రై డే"కార్యక్రమాన్ని తప్పనిసరిగా పాటించాలని మున్సిపాలిటీ విజ్ఞప్తి చేసింది.

